Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
28-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:12
సంచిక: 347

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## జనగామలో భారీ అగ్ని ప్రమాదం



షాపింగ్ కాంప్లెక్స్‌లో చెలరేగిన కీలలు

పది దుకాణాలకు వ్యాపించిన మంటలు

20 కోట్ల నష్టం వాటిల్లినట్టు అంచనా

2లో

## ఉగ్రదాడుల్ని ఇంకెంత మాత్రమూ సహించం

**ముంబై ఉగ్రదాడిపై నాడు స్పందన లేదు**

**మళ్లీ జరిగితే ప్రతిస్పందన ఉంటుంది: ఎస్.జైశంకర్**

ముంబై, అక్టోబరు 27: ఉగ్రవాదంపై భారత వైఖరి బలంగా ఉందని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం చేశారు. 26/11 ముంబై ఉగ్రదాడి తరహా ఘటనలు మళ్లీ జరిగితే గనుక ప్రతిస్పందన ఉంటుందని తేల్చిచెప్పారు. మహారాష్ట్రలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్ఠను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముంబైలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'ముంబైలో జరిగినది(26/11) మరో మారు జరగకూడదు. అప్పుడు ఉగ్రదాడి జరిగింది. దానిపై స్పందన లేదు. దీన్ని భారత్ ఆమోదించదు. వచ్చిన మార్పు ఇదే. నేడు ఉగ్రవాదంపై పోరులో మేం నాయకులం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ బలంగా నిలిచిందని ప్రజలకు తెలుసు' అన్నారు. పగటి పూట సాధారణ కార్యకలాపాలు నిర్వహిస్తూనే, రాత్రి వేళ ఉగ్రవాదాన్ని పెంచిపోషించే దేశాలను భారత్ సహించబోదని ఆయన తేల్చిచెప్పారు.

## రియల్ వ్యాపారం కోసమే మూసీ డ్రామా

పునరుజ్జీవం పేరిట కాంగ్రెస్ దోపిడీ

పథకాలకు పైసల్లేవంటున్న సర్కార్‌కు

'మూసీ'కి లక్షన్నర కొట్లు ఎక్కడివి?: కేటీఆర్

మల్లాపూర్,:"రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం పేరిట డ్రామా ఆడుతున్నారు. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోపిడీకి సిద్ధమైంది. మూసీ బ్యూటిఫికేషన్‌కు మేము వ్యతిరేకం కాదు.. లూటిఫికేషన్‌కు మాత్రమే వ్యతిరేకం" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆదివారం నాచారం ఎస్టీపీని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఎంతో ఉందని, రూ.20వేల కోట్లతో మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రచించామని చెప్పారు.



2లో



## మూసీ ప్రక్షాళన ఆగదు..

ఎన్ని శక్తులు అడ్డుపడినా ఆ బాధ్యత కాంగ్రెస్‌దే.. పునరుజ్జీవానికి యాదవులు సహకరించాలి

ఇకపై అధికారికంగా సదర్ సమ్మేళనం

సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ సిటీ/కవాడిగూడ, మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, ఇందుకు యాదవ సోదరులు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్‌టీఆర్ స్టేడియంలో జరిగిన సదర్ సమ్మేళనానికి రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇకపై ప్రతి ఏడాది సదర్ సమ్మేళనాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ఆయన ప్రకటించారు. కులీ కుతుబ్ షాహీ, నిజాంల కాలం నుంచి నగర నిర్మాణం, అభివృద్ధిలో యాదవులు మూల పురుషులుగా ఉన్నారని, మూసీలో గడ్డి చేలు యాదవ సోదరులవే అని ఆయన గుర్తు చేశారు. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి,

2లో

## పంచాయతీరాజ్‌లో.. కాంట్రాక్ట్ ఉద్యోగులకు పండగే!

670 మంది వేతన జీవులకు ఊరట

బకాయిల విడుదల, ఉద్యోగ భద్రతకు ఓకే

జగన్ హయాంలో నిలిచిపోయిన జీతాలు

2లో

కూటమి సర్కారు వచ్చాక వారికి ఉపశమనం

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో వేతన బకాయిలు రూ.24 కోట్లు విడుదల



## డిజిటల్ అరెస్టు.. అబద్ధం

చట్టంలో అసలు ఆ ప్రక్రియ లేనే లేదు

ఏ ప్రభుత్వ సంస్థా ప్రజల్ని బెదిరించదు

ఆన్‌లైన్ మోసగాళ్ల బారిన పడొద్దు

ఆగి.. ఆలోచించి.. నిర్ణయం తీసుకోవాలి

'మన్ కీ బాత్'లో ప్రజలకు ప్రధాని పిలుపు

సైబర్‌నేరాలపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేసిన ట్వీట్‌ను ప్రస్తావించిన మోదీ

## రేవ్‌పార్టీపై సమగ్ర దర్యాప్తు జరపాలి

ఫాంహౌస్ ఎవరిదైనా వదలొద్దు: కిషన్‌రెడ్డి

బావమరిది ఫంక్షన్‌కి కేటీఆర్ వెళ్లలేదా?

సుద్దపూస.. ఇప్పుడేమంటాడో?: సంజయ్

సుద్దపూస.. ఇప్పుడేమంటాడో?

కేటీఆర్ బావమరిది ఫాంహౌస్‌లోనే రేవ్ పార్టీలా?

పోలీసులే టిల్లును తప్పించారు: బండి సంజయ్

రేవంత్, కేటీఆర్ కుమ్మక్కయ్యారు: రఘునందన్

2లో






# జనగామలో భారీ అగ్ని ప్రమాదం

జనగామ, :జనగామలో ఆదివారం తెల్లవారుజామున ఓ షాపింగ్ కాంప్లెక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పదికి పైగా దుకాణాలు దగ్ధమై పెద్ద ఎత్తున ఆస్తి నష్టం వాటిల్లింది. స్థానిక సిద్దిపేట రోడ్డులో ఉన్న విజయ షాపింగ్ మాల్‌లో శుక్రవారం తెల్లవారుజామున 5.30 గంటలకు మంటలు చెలరేగాయి. మొదట్లో కొద్దిపాటి పొగలు రావడాన్ని గమించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపే మంటలు ఎగిసిపడ్డాయి. ప్రమాదంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి విజయ షాపింగ్ మాల్ షట్టర్లు తెరుచుకోలేదు. దాంతో ప్రమాద తీవ్రత పెరిగింది. మంటలు ఆ కాంప్లెక్స్‌లోని ఆర్‌ఎస్ బ్రదర్స్, శ్రీలక్ష్మీ షాపింగ్ మాల్‌కు వ్యాప్తిచెందాయి. షట్టర్లను జేసీబీ సాయంతో తొలగించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అయినా మంటలు అదుపులోకి రాలేదు. మధ్యాహ్నం 1.30తర్వాత కొద్దిగా అదుపులోకి వచ్చాయి. జనగామ జిల్లాలో వేర్వేరుచోట్ల నుంచి రప్పించిన 6 ఫైరింజన్లతో సుమారు 40 మంది అగ్నిమాపక సిబ్బంది ఏడు గంటలకు పైగా శ్రమించారు. షాపింగ్ కాంప్లెక్స్‌కు ఆనుకొని ఉన్న మరో భవనంపైకి ఎక్కి 'ఫైర్ కెమ్' (ఫోమ్) రసాయనాన్ని నీటితో కలిపి చల్లారు.

# పంచాయతీరాజ్‌లో..
# కాంట్రాక్ట్ ఉద్యోగులకు పండగే!

అమరావతి: రాష్ట్రంలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం భారీఊరట కల్పించింది. జగన్ హయాంలో జీతాలు, ఉద్యోగ భద్రత లేకుండా త్రిశంకుస్వర్గంలో కొట్టుమిట్టాడారు. అంతేకాదు, ఒకానొక దశలో వీరిని తొలగించేందుకు కూడా ప్రయత్నించారు. అయితే, రాష్ట్రంలో కూటమి సర్కారు వచ్చిన తర్వాత ఈ ఉద్యోగుల ఆవేదనను ఆలకించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. వీరికి ఉపశమనం కల్పించారు. కాంట్రాక్టు ఉద్యోగులకు నిలిపివేసిన వేతనాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్ కృష్ణతేజను ఆదేశించడంతో ఉద్యోగులకు పెండింగ్ జీతాలు ఇచ్చే ప్రక్రియ వేగవంతమైంది. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పీఆర్ ఇంజనీరింగ్ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బందితో పాటు ఈఎన్‌సీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించే దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, ఈఎసఐ, ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలను పునరుద్ధరించనున్నారు. తాత్కాలిక ఉద్యోగులుగా ఉన్న వారందరినీ గ్రామీణాభివృద్ధిశాఖ పరిధిలోకి తెచ్చారు. సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సంస్థ పరిధిలో ఉద్యోగులుగా నియమించనున్నారు. ఈ సంస్థ పరిధిలో హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయనున్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా తీసుకుని, ఇక నుంచి ప్రతి నెలా జీతం ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. బకాయిల కోసం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ రూ.24 కోట్లు విడుదల చేసింది. దీంతో ఈ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్, కమిషనర్ కృష్ణతేజకు కాంట్రాక్టు ఉద్యోగ సంఘం నేతలు దివాకర్‌బాబు, సురేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

**ఒత్తిడి నుంచి ఉపశమనం**

రాష్ట్రవ్యాప్తంగా ఈఎన్‌సీ ఆధ్వర్యంలో కాంట్రాక్టు విధానంలో టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు, స్వీపర్లు సుమారు 670 మంది పనిచేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ పనులు విస్తృతంగా చేపడుతున్న నేపథ్యంలో గతంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం వారిని కాంట్రాక్టు విధానంలో నియమించింది. గ్రామాల్లో మెటీరియల్ నిధులతో చేపట్టే సిమెంట్‌రోడ్లను పర్యవేక్షించేందుకు వారిని నియమించారు. ఏటా 10 వేల కిలోమీటర్ల మేరకు సిమెంటు రోడ్లు వేస్తుండటంతో అప్పట్లో ఇంజనీర్లకు పనుల ఒత్తిడి పెరిగింది. అందుకే ఎక్కడికక్కడ మండలస్థాయిలోను, ఈఎన్‌సీ కార్యాలయంలోనూ సుమారు 56 మంది సిబ్బందిని నియమించారు. అప్పట్లో ఈఎన్‌సీ కార్యాలయానికి వారి జీతాల కోసం 3 శాతం నిర్వహణా వ్యయం ఇచ్చేవారు. అయితే, వైసీపీ సర్కార్ వచ్చిన తర్వాత పరిస్థితులు మారిపోయాయి. ఉపాధి మెటీరియల్ నిధులను వాడుకోవడంలో అప్పటి సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దీంతో పనులే జరగనప్పుడు నిర్వహణ వ్యయం ఎందుకివ్వాలంటూ అప్పటి కమిషనర్ నిలిపేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా సిబ్బందికి వేతనాలు అందలేదు. ఉద్యోగులు నిరసన వ్యక్తం చేయడంతో కొంత కాలం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖ నిర్వహణ వ్యయం నుంచి జిల్లాల్లో జీతాలు అందించారు. కొన్ని చోట్ల నిర్వహణ వ్యయం చాలినంత లేకపోవడంతో ఇవ్వలేదు. దీంతో ప్రతి నెలా వారికి జీతాలందని పరిస్థితి ఏర్పడింది. గతేడాదిగా మొత్తంగా వారికి జీతాలు అందలేదు. ఈ నేపథ్యంలో జీతాల కోసం ఉద్యోగుల నుంచి ఒత్తిడి పెరిగింది. ఈ పరిణామంతో ఉన్నతాధికారులు ఉద్యోగులను తొలగించాలని సూచించారు. అయితే, ఉన్నపళంగా వారిని తొలగిస్తే నిరసనలు పెరిగిపోతాయని, పైగా ఎన్నికల సమయం కావడంతో వారి జోలికెళ్లవద్దని అప్పట్లో వైసీపీ పెద్దలు చెప్పడంతో అధికారులు మౌనంగా ఉన్నారు. ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడం, కూటమి సర్కార్ రావడం, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలోకి పంచాయతీరాజ్ శాఖ రావడంతో ఉద్యోగులకు ఉపశమనం లభించింది.

# డిజిటల్ అరెస్టు.. అబద్ధం

న్యూఢిల్లీ, : ఈ రోజుల్లో సైబర్ నేరాలు ప్రధాన సమస్యగా మారాయని ప్రధాని నరేంద్రమోదీ ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు మరింత అవగాహన అవసరమన్నారు. మోసగాళ్లు తాము పోలీసులుగా, సీబీఐ, ఆర్‌బీఐ, నార్కోటిక్స్ అధికారులుగా పరిచయం చేసుకొని వ్యక్తిగత సమాచారాన్ని రాబడతారని, తర్వాత ఆలోచించే సమయం కూడా ఇవ్వకుండా నిర్ణీత సమయంలోగా డబ్బులు చెల్లించాలని భయపెడుతూ ఒత్తిడి చేస్తారని తెలిపారు. ఆదివారం ప్రసారమైన 115వ 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ సైబర్ నేరాల అంశాన్ని ప్రస్తావించారు. సైబర్ దాడుల నుంచి ప్రజలను కాపాడేందుకు అనేక సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. ఈ మోసాల బారిన పడకుండా ఉండేందుకు 'ఆగి... ఆలోచించి... ఆ తర్వాత నిర్ణయించండి..' అనే మూడు అంచెల విధానాన్ని పాటించాలని ప్రజలకు సూచించారు. 'చట్టంలో డిజిటల్ అరెస్టు వంటి ప్రక్రియ లేనేలేదు. ఇది నేరగాళ్ల ముఠా చేసే మోసం. ఏ ప్రభుత్వ సంస్థా మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేయదు. ఫోన్లు చేసి డబ్బులు చెల్లించాలని బెదిరించదు. ప్రశాంతంగా ఆలోచించండి... వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దు.. వీలైతే స్క్రీన్ షాట్ తీసుకోండి. ఆ కాల్‌ను రికార్డు చేయండి. ప్రభుత్వ సంస్థలు ఎవరినీ బెదిరించవని గుర్తుంచుకోండి... ఇలాంటి పరిస్థితి ఎదురైతే వెంటనే నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్ (1930)కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండి' అని మోదీ సూచించారు. ఈ సందర్భంగా టీజీఎసఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ గతంలో సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా చేసిన ఒక ట్వీట్‌ను ప్రధాని ప్రస్తావించారు. కర్ణాటకకు చెందిన సందీప్ పాటిల్.. తనకు వీడియో కాల్ చేసిన సైబర్ నేరగాళ్ల బారినపడకుండా తప్పించుకోవటమేగాక వారి ప్రయత్నాన్ని వీడియో రికార్డ్ చేశాడు. ఈ వీడియోను సజ్జనార్ ఎక్స్‌లో పోస్ట్ చేసి ఈతరహా మోసాల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆ ట్వీట్‌ను ప్రధాని ప్రస్తావించటమేగాక పాటిల్ ధైర్యాన్ని మెచ్చుకున్నారు.

# రేవ్‌పార్టీపై సమగ్ర దర్యాప్తు జరపాలి

హైదరాబాద్/గజ్వేల్, :జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫాంహౌస్ ఎవరిదైనా దర్యాప్తు జరపాల్సిందేనన్నారు. రాజకీయాలకు అతీతంగా దర్యాప్తు జరగాలని, చట్టాన్ని తనపని తాను చేసుకోనివ్వాలని ప్రభుత్వానికి సూచించారు. దొంగ వీడియోలు తీసి దేశవ్యాప్తంగా జడ్జిలకు పంపిన చరిత్ర ఉన్న బీఆర్‌ఎస్ కూడా ఇప్పుడు తమపై డ్రగ్స్ కేసులు అక్రమంగా పెడుతున్నారంటూ పెడబొబ్బలు పెడుతోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఫాంహౌస్ ఫైల్స్ పేరిట ఐదు గంటల పాటు సినిమా చూపించారని గుర్తుచేశారు. నాడు కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకోగా, ఇప్పుడు కాంగ్రెస్ నేతలు సామూహికంగా దోచుకుంటున్నారని, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని దుయ్యబట్టారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. గడిచిన పది నెలల్లో జరిగిన ఒప్పందాలు, చేసిన అప్పులు, ఆస్తుల వివరాలతో మొత్తం ఆర్థిక పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క హామీని కూడా అమలు చేయలేని దుస్థితిలో ఉన్న ప్రభుత్వం, లక్షా యాభై వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తామంటూ ఎగిరెగిరి పడుతోందని దుయ్యబట్టారు. తెలంగాణకు కేంద్రం అన్యాయం చేసిందంటూ కేసీఆర్ పదేళ్లు మాట్లాడగా.. ఇప్పుడు సీఎం రేవంత్ కూడా అదే పల్లవి ఎత్తుకున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

**సుద్దపూస.. ఇప్పుడేమంటాడో..?: సంజయ్**

జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ట్విటర్ టిల్లు సహా ఆయన కుటుంబ సభ్యుల పాస్‌పోర్టులను సీజ్ చేయాలని, ఈ కేసు నుంచి ట్విటర్ టిల్లును, ఆయన కుటుంబ సభ్యులను తప్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సీసీ ఫుటేజీలను వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. ట్విటర్ టిల్లు బామ్మర్ది ఫాంహౌస్ 'రేవ్ పార్టీ' కేసును నీరుగార్చే కుట్ర మొదలైందని సంజయ్ ఓ ప్రకటనలో ఆరోపించారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న వాళ్లు కూడా ఈ పార్టీలో ఉన్నట్లు తెలిసిందని.. కొందరు పోలీసులు కావాలనే టిల్లును తప్పించారని ఆరోపించారు. హోంశాఖ సీఎం వద్దే ఉన్నా ఎందుకు సమగ్ర విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఒక్కటేనని తాము చెబుతున్నది నిజమేనని మరోసారి రుజువైందన్నారు. "తెలంగాణలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుస్తామన్న ప్రభుత్వ ప్రకటనలన్నీ డొల్లేనా? డ్రగ్స్ రహిత రాష్ట్రమంటే కేటీఆర్ కుటుంబ సభ్యులను తప్పించడమేనా?" అంటూ ప్రశ్నలవర్షం కురిపించారు. "అక్రమ నిర్మాణాలంటూ పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లను కూలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మించిన ట్విటర్ టిల్లు



ఫాంహౌసను ఇంతకాలం ఎందుకు కూల్చలేదు? జన్వాడ ఫాంహౌసలో దాచుకున్న ముఖ్యమైన ఫైళ్లన్నీ ఓ స్టార్ హోటల్‌కు తరలించారు. ఈ విషయం తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? టిల్లు బామ్మర్ది ఫాంహౌసలో జరిగిన రేవ్ పార్టీలో ఆయన కుటుంబ సభ్యులున్నా ఉద్దేశపూర్వకంగా తప్పించారు.

డగ్స్ దొంగలు పారిపోయేలా చేశారు. దానికి సహకరించిన వ్యక్తులెవరు? ఇది పక్కా డ్రగ్స్ పార్టీయే. ట్విటర్ టిల్లు.. ఏమీ ఎరగనట్లు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో విచారణ జరిపితే ఆయన చావు తెలివి తేటలు బయటపడతాయి" అని సంజయ్ స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులతో సహా రేవ్ పార్టీలో పాల్గొన్న వారందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలన్నారు. "మీ సొంత బామ్మర్ది ఇంటి ఫంక్షన్ జరిగితే.. నువ్వు వెళ్లలేదంటే నమ్మేదెలా? ఆ ఫంక్షన్‌కు నీతోపాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు వెళ్లారా? లేదా? నువ్వే సొంతంగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లింది నిజమా? కాదా?" చెప్పాలంటూ సంజయ్.. కేటీఆర్‌ను ప్రశ్నించారు. కేటీఆర్ తన ఫ్యామిలీని అడ్డుపెట్టుకుని అక్కడి నుంచి తప్పించుకున్నది నిజమా కాదా? చెప్పాలని డిమాండ్ చేశారు. మీ బామ్మర్ది ఫంక్షన్‌కు తెలంగాణవాదానికి ముడిపెడతావేంటి? దీని వెనక మతలబేంటి? మామూలు ఫంక్షన్ అయితే డీజీపీతో మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడాల్సిన అవసరం ఏమొచ్చింది? అని నిలదీశారు. జన్వాడ ఫాంహౌస్ సీసీ ఫుటేజీ బయటపెట్టాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీనో లేక 'రావు'ల పార్టీనో జరిగినట్లు తెలిసిందని, ఈ ఫాంహౌస్ సీసీ ఫుటేజీని పోలీసులు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టూ వారాంతాలు వచ్చాయంటే రేవ్ పార్టీలని, రావు పార్టీలని.. విదేశీ మద్యంతో పాటు కొకైన్, డ్రగ్స్ తీసుకొచ్చి డ్రగ్స్ మాఫియాను పెంపొందిస్తున్నారని ఆరోపించారు.

# రియల్ వ్యాపారం కోసమే మూసీ డ్రామా

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు రేవంత్ సర్కార్ లక్షన్నర కొట్లతో మూసీ సుందరీకరణ అంటోందని, దీని వెనుక ఢిల్లీకి మూటలు పంపడమే లక్ష్యంగా ఉన్నట్లు కనిపిస్తోందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎస్టీపీల (మురుగు నీటి శుద్ధి కేంద్రాలు) వల్ల మురుగు నీరు శుద్ధి అవుతోందన్నారు. అప్పుడు ఎస్టీపీల కోసం సుమారు రూ.4వేల కోట్లు నిధులు కేటాయించామని, ఆనా డు నిర్మించిన ఎస్టీపీలనే ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నారన్నారు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవని మంత్రులు అంటున్నారని, అలాంటప్పుడు మూసీ పునరుజ్జీవనానికి రూ.లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెచ్చి ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల అమలుపై నోరెత్తని కాంగ్రెస్ ప్రభుత్వం.. మూసీ అభివృద్ధి గురించి ప్రయత్నాలు చేస్తోందని, దీని వెనక ఉన్న విషయమేంటో ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# మూసీ ప్రక్షాళన ఆగదు..

(మొదటి పేజీ తరువాయి)

పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని రేవంత్ చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్‌లో అంజన్ కుమార్ యాదవ్ ఓడిపోయినా యాదవ సోదరుల నాయకత్వం ఉండాలని, ఆయన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు పంపామని రేవంత్ తెలిపారు. యాదవులకు రాజ్యసభలో ప్రాతినిధ్యం ఉండాలని, సోనియా, రాహుల్‌ను ఒప్పించి అనిల్‌కు అవకాశం కల్పించామన్నారు. ముమ్మందు యాదవ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని, కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. యాదవులకు ఏ అవసరం వచ్చినా.. ప్రభుత్వం అండ అవసరమని భావించినా.. స్వేచ్ఛగా తన దగ్గరకు రావాలని రేవంత్ సూచించారు. లక్ష్మీపూజ సందర్భంగా సదర్ ఉత్సవాలు నిర్వహించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమన్నారు. పశు సంపదను దేవుళ్లతో సమానంగా పూజిస్తోన్న సంస్కృతి దేశానికి ఆదర్శమని రేవంత్ చెప్పారు. కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**స్టెప్పులేసిన రేవంత్‌రెడ్డి**

సదర్ సమ్మేళనంలో రేవంత్‌రెడ్డి స్టెప్పులేశారు. యాదవ సోదరుల విజ్ఞప్తి మేరకు అంజన్‌కుమార్‌యాదవ్, అనిల్‌కుమార్ యాదవ్‌లతో కలిసి చేతిలో హాకీ స్టిక్ పట్టుకొని నృత్యం చేశారు. సమ్మేళనంలో పాల్గొన్న వారు కూడా హుషారుగా స్టెప్పులేశారు.

**ధర్నాచౌక్‌లో సదర్ ఉత్సవాలు**

ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో నిర్వహించిన సదర్



ఉత్సవాల్లో డప్పు వాయిద్యాలకు అనుగుణంగా దున్నపోతుల విన్యాసాలు, యాదవ సోదరుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యాదవుల పాటలు, నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ఇందిరాపార్కు ధర్నా చౌక్ హోరెత్తింది.




# దళితులపై బీఆర్ఎస్ నేత దౌర్జన్యం

▸▸ బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు

**క్రైమ్ మిర్రర్, కొత్తూరు:** దళితులను ఇబ్బందులకు గురిచేసి, వారిపై దౌర్జన్యం చేసిన విషయంలో కొత్తూరు బీఆర్ఎస్ నేత పై అట్రాసిటీ కేసు నమోదయింది. కొత్తూరు కు చెందిన మున్సిపల్ చైర్ పర్సన్ భర్త దేవేందర్ యాదవ్ తమను చాలాకాలంగా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా తమ భవనానికి సంబంధించిన ప్రహరీ గోడను కూల్చివేశారని ఆరోపిస్తూ తుప్పర రాములు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. దేవేందర్ యాదవ్ అతని అనుచరులు మేకల రాఘవేందర్ యాదవ్, చాకలి లక్ష్మణ్ మరికొందరు అనుచరులు తమ ఇంటి ప్రహరీ కూడా కూల్చివేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా కూడా సదరు స్థలం విషయంలో వేధిస్తున్నారని, దళితులమని తమపై దౌర్జన్యం చేస్తున్నారని, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధితులు ఫిర్యాధు చేశారు. బాధితుని ఫిర్యాధు మేరకు కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ భర్త బాతుక దేవేందర్ యాదవ్ తో పాటు పలువురి పై కేసు నమోదు చేశారు.



# ప్రోటో కాల్ ఉల్లంఘన పైన శాసన సభ స్పీకర్ దృష్టికి తీసుకెళ్తా

▸▸ దౌల్తాబాద్ ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ ఉల్లంఘన

▸▸ ఆవుల రాజీ రెడ్డి ఏ హెూదాలో ఆసుపత్రి భవనంలో ఒక విభాగాన్ని ప్రారంబించారని ప్రశ్న ▸▸ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 27 :** తెలంగాణ కాంగ్రెస్ సర్కారు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కి ఇచ్చిన గౌరవం ఒక మహిళా ఎమ్మెల్యే అయిన తనకు ఇవ్వడం లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి మండి పడ్డారు. ఇట్టి విషయాన్ని శాశన సభ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్టు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మహిళలంటే గౌరవం లేదని విమర్శించారు. మెదక్ జిల్లాలో కెసిఆర్ 100 సీట్ల తో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తే దాన్ని 50 సీట్లకు కుదించి ప్రారంభించడాన్ని తప్పుబట్టారు. 50 సీట్లకు కుదించి గత నాలుగు రోజుల క్రితం మెడికల్ కాలేజీని మంత్రుల అధ్వర్యంలో ప్రారంభోత్సవం చేయడం విడ్డూరంగ ఉందని హెద్దేవా చేశారు. కానీ ఈ ప్రారంభోత్సవానికి ఒక మహిళా ఎమ్మెల్యే అయిన తనను అహ్వానించక అగౌరవపర్చడం ఈ ప్రభుత్వ పెద్దలకు ఎంత వరకు సమంజసం అని తూర్పారబట్టారు. ప్రోటోకాల్ లేనివాళ్లను అధికారులు ఎలా వేదిక పైకి పిలుస్తారని ప్రశ్నించారు. గత 24 వ తేదీన దౌల్తాబాద్ ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభోత్సవంలో కూడా ప్రోటోకాల్ ఉల్లంఘించడం జరిగిందని గుర్తుచేశారు. ఒక నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకుడైన ఆవుల రాజీ రెడ్డి ఏ హెూదాలో ఆసుపత్రి భవనంలో ఒక విభాగాన్ని ప్రారంబించారని ప్రశ్నించారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజకీయ నాయకుడని అలాంటి వారిని అధికారిక కార్యక్రమాలలో పాల్గొనేలా చేసి నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల ఆశిష్యులతొ శాశన సభకు ఎన్నికైన తనను మెదక్ మెడికల్ కాలేజి ప్రారంభోత్సవం లో పాల్గొనకుండా చేశారని విమర్శించారు. నర్సాపూర్ లొ ఆవుల రాజిరెడ్డిని అనధికారికంగా రేవంత్ సర్కారు ఏమన్నా ఎమ్మెల్యే గా ప్రకటించిందా ప్రజలకు సమాధానం చెప్పాలని దుయ్యబట్టారు. ఆయన అధికారిక కార్యక్రమాలలో మందిమార్బలంతొ కారు సైరన్ తొ వచ్చి బలనిరూపన చెయ్యిమని రేవంత్ రెడ్డి ఏమన్నా చెప్పాడని అన్నారు. ఇలా చెయ్యడం మొదటి సారి కాదని తనను అనేకమార్లు అవమానించారని ఇలా ఎలా చేస్తారని, ఇది పరిపాటిగా మారిందని అన్నారు. ఈ ప్రోటోకాల్ వ్యవహారంలొ ప్రభుత్వం వెంటనే తమ వైఖరిని తెలుపాలని లేదంటే ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రోటోకాల్ వ్యవహారంలో రెండు పార్టీల మధ్య ఏదైనా జరుగరానిది జరుగుతే రేవంత్ సర్కారే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.






# మునుగోడు కోటి సింగ్ కు చార్జి మేమో జారీ



**మునుగోడు అక్టోబర్ 27 (క్రైమ్ మిర్రర్ ) :** మునుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో కొమ్ము ముత్యాలు అనే రైతు పైన ఏ ఎస్సై కోటి సింగ్ చెయ్యి చేసుకున్న ఘటనలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ డీఎస్పీ కే శివరామిరెడ్డి నీ విచారణకు ఆదేశించారు. విచారణ అనంతరం ఏ.యస్.ఐ కోటి సింగ్ కు నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి ఛార్జ్ మెమో జారీ చేశారు.

# హిందీ ఉపాధ్యాయురాలికి డాక్టరేట్



**గండిపేట్(క్రైం మిర్రర్):** శివారంపల్లి కి చెందిన రూపాదేవి హిందీ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. ప్రస్తుతం రూపాదేవి శివరాంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. 'రాజేంద్ర యాదవ్ కె కథా సాహిత్య మే చేతనా కే ఆయాం' అనే అంశంపై డాక్టర్ రాజశ్రీ మోరే పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేయగా.. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల హిందీ విభాగం నుంచి డాక్టరేట్ పొందానని రూపాదేవి తెలిపారు. ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆమెకు అభి నందనలు తెలిపారు. పరిశోధనకు పూర్తి సహకారం అందించిన ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, గైడ్లకు రూప ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉమెన్ లీడర్ షిప్ నేషనల్ అవార్డ్ అందుకున్న మద్దెల భవాని

**మంచిర్యాల ప్రతినిధి 27 అక్టోబర్, క్రైమ్ మిర్రర్:** నేషనల్ అవార్డు – 2024 సంవత్సరమునకు గాను ప్రగతిశీల మహిళ సంఘం నాయకురాలు మద్దెల భవానికి జాతీయ అవార్డు కమిటీవారు, ఆదివారం ఈ అవార్డుని హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయములో అందజేశారు. ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజెసిన్నట్లు తెలియజేశారు. మద్దెల భవాని పేద ప్రజల పక్షానఎన్నో పోరాటాలు చేసి ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనార్టీల పక్షాన నిలబడి పోరాటాలు చేసిందన్నారు. ఈ సంవత్సరం అక్టోబర్ 27వ ఆదివారం రోజున హైదరాబాద్ లో నిర్వహించిన బహుజన రైటర్స్ 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగ నేషనల్ అవార్డును అందజేసినట్లు తెలిపారు. సౌత్ ఇండియాలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, కేరళ మరియు పుదిచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరయ్యారు అని అన్నారు. ఈ అవార్డ్ అందజేసిన వారిలో బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్, రాష్ట్ర కో–ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు అవార్డు సెలక్షన్ కమిటి మెంబర్ బాదే వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# పిట్లం త్రిశూల్ హాస్పిటల్ లో మధుమేహ నిర్ధారణ పరీక్షలు



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పిట్లం మండల కేంద్రంలోని త్రిషల్ హాస్పిటల్ లో ఆదివారం ఉచిత మధుమేహ నిర్ధారణ శిభిరన్ని నిర్వహించారు.ఈ శిభిరంలో 9మందికి పరీక్షలు నిర్వహించగా,షుగర్ నిర్ధారణ అయిన 4గురికి ఒక నెలకు సరిపడా మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాష్మిత,పిట్లం లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాశిరెడ్డి, కార్యదర్శి మర్గల వేణు,కోశాధికారి బాలు,జోన్ చైర్మన్ కిషన్,త్రిశూల్ ఆసుపత్రి డైరెక్టర్ లు సుభాకర్, దయానంద్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి అభినందన.. సన్మానం

▸▸ ఎస్ ఆర్ ఏ అధ్యక్షుడు రాజలింగు మోతె

**మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది డా. రాజలింగు మోతె అన్నారు.జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం' ఇంటర్నెట్ వినియోగం పై లాభనష్టాలు' అనే అంశంపై 8,9,10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా, 8వ తరగతి విద్యార్థి అయిన ఆడెపు అక్షర ప్రథమ స్థానంలో నిలిచినందుకుగాను, ఆదివారం సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చున్నం బట్టి వాడలో గల విద్యార్థిని ఇంట్లో తల్లిదండ్రుల సమక్షంలో ఆ విద్యార్థిని అభినందించి,ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కాంపెల్లి హరి చరణ్, డి. వెంకట్, తల్లిదండ్రులు వాణి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి సహాయం చేసిన యూత్ ఫర్ సొసైటీ టీం

**మందమర్రి టౌన్ అక్టోబర్ 27 క్రైమ్ మిర్రర్:** మందమర్రి మార్కెట్ మూడవ జోన్ కి చెందిన తంగెళ్లపల్లి రాజేందర చారి చాలా పేదరికంతో బాధపడుతున్నాడని ,కొన్ని నెలల క్రితం పక్షవాతం రావడం,అనారోగ్యంతో ఇల్లు గడవడం భారం అవడంతో ఆ కుటుంబం కష్టాల్లో ఉందని తెలుసుకొని యూత్ ఫర్ సొసైటీ టీం తరుపున తమ వంతు బాధ్యతగా బియ్యం, నిత్యవసర సరుకులు సహాయం చేయడం జరిగింది. అతని భార్య పుష్పాలత ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు.కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ టీం పాల్గొన్నారు.



# స్మశాన వాటికను కబ్జా చేస్తే ఊరుకునేది లేదు కేకే టు స్మశాన వాటిక సాధన కమిటీ



**మందమర్రి టౌన్ అక్టోబర్ 27 క్రైమ్ మిర్రర్:** దమందమర్రి పట్టణంలోని యాపల్ కేకే ఓ సి ప్రాంతంలో గల సుమారు నాలుగు ఎకరాల స్మశాన వాటికను గత అరవై సంవత్సరాలుగా ఎనిమిది వార్డుల ప్రజలు వినియోగించుకోవడం జరుగుతుందని పుస్కూరి పవన్ రావు అనే వ్యక్తి స్మశాన వాటికలో ఉన్న సమాధులను తీసివేసి కబ్జా చేయుటకు ప్రయత్నాలు చేస్తుడగ కాలనీ ప్రజలు అడ్డుకొని వారిపై పోలీస్ స్టేషన్లో పిటిషన్ దాఖలు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని హిందూ యాపల్ కేకే టు స్మశాన వాటిక సాధన కమిటీ వారు ఆదివారం మందమర్రి ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలినివాసులు అందరం కలిసి ఈ అక్రమ కబ్జాను ఆపాలని నిర్ణయం తీసుకొని 20 మంది సభ్యులతో ఒక కమిటీ వేసుకున్నామని అన్నారు. కబ్జాదారులపై పిటిషన్ దాఖలు చేయడానికి వెళ్ళినప్పుడు ఒక్కరు పిటిషన్ ఇస్తే చాలు అని పోలీసు వారు తెలుపగా బిఆర్ఎస్ నాయకుడైన మారం రామకృష్ణ తల్లిదండ్రుల సమాధులను కూల్చి వేశారనే బాధలో ఉన్నానని నేను పిటిషన్ దాఖలు చేస్తానని చెప్పగా నమ్మి వారితో పిటిషన్ ఇప్పించగా కేసు నమోదు అయింది అన్నారు.కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా లోక్ అదాలత్ లో పవన్ రావు తో కుమ్మక్కై ప్రలోభాలకు లొంగి పిటిషన్ ని కొట్టి వేయించి కమిటీ సభ్యులను మోసం చేశారని వారు మండిపడ్డారు.అతని స్వలాభం కొరకు మా అందరి మనోభావాలను ఈ విధంగా దెబ్బతీయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తు వారిని కమిటీ నుంచి తొలగించడం జరిగిందని చెప్పారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో కేకే ఓసి పక్కన గల స్మశాన వాటికను ఎవరు కబ్జా చేసిన ఊరుకునేదిలేదని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనం నరసయ్య,బోరిగం వెంకటేశు ,రాకేష్,రాచర్ల గణేష్,రాచర్ల రవికుమార్,బండి శంకర్ గౌడ్,జెక్కని సత్యం, సారంగపాణి,ఎస్ సంతోష్,బి కుమార్,కే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గల్లంతు అయిన యు వకుల కోసం కోన సాగుతున్న గాలింపు...ఇద్దరి మృత దేహాలు లభ్యం

**మంచిర్యాల ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంప్రాణహిత నదిలో ముగ్గురు యూవకు గల్లంతు ఐ నది తెలిసిందే కాగా .. గాలింపు జరుపు తుం డ గా మృతదేహా లు లభ్యం అవు న్నాయి ఆదివారం సాయంత్రం వరకు ఇద్దరి మృత దేహాలు దొరికాయి , ఇంకా గాలింపుచర్యలుకొనసాగుతున్నాయిగల్లంతయిన వారిలో జహీర్ హుస్సేన్, ఇర్షాద్ హుస్సేన్ శవాలు ప్రాణహిత తలాయి సమీ పం లో లభ్యమైనట్లుసమాచారం పోలీసులు గాలింపు చర్యలు కొ నసాగిస్తున్నారు.



## ఎడిటోరియల్

# వట్టి బెదిరింపులేనా?

ఇది కనివిని ఎరుగని కథ. వారంరోజుల్లోనే మన విమానాలకు శతాధికంగా బాంబు బెదిరింపు కాల్స్... వివిధ జాతీయ, అంతర్జాతీయ విమానయాన సంస్థలకు చెందిన పలు విమానాలను అర్ధంతరంగా దింపాల్సి రావడం, దారి మళ్ళించడం, చివరకు ఫైటర్ జెట్ల రక్షణ మధ్య తీసుకువెళ్ళాల్సి రావడం జరిగింది. ఈ%-%మెయిల్, సోషల్ మీడియా అజ్ఞాత పోస్టుల బెదిరింపులతో భారత వైమానిక రంగం ఉలిక్కిపడింది. ఏ బెదిరింపు వచ్చినా నిశితంగా పరీక్షించి, జాగ్రత్త చేపట్టాలన్నది నిబంధన కావడంతో విమానయాన పరిశ్రమపై తాజా బెదిరింపుల ప్రభావం అంతా ఇంతా కాదు. ఖలిస్తానీ తీవ్రవాది గురుపత్‌వంత్ సింగ్ పన్నూ సైతం ఎయిరిండియా విమానంపై దాడి చేస్తామనీ, నవంబర్ 1%-%19 మధ్య ఎయిరిండియాలో ప్రయాణించవద్దనీ హెచ్చరించడంతో కథ కొత్త మలుపు తిరిగింది. పెరుగుతున్న భద్రతా సమస్యలపై విమానయాన శాఖ మల్లగుల్లాలు పడుతోంది. బెదిరింపులకు పాల్పడినవారిపై తీవ్ర శిక్షలు విధించేలా చట్టంలో మార్పులు చేయాలనీ, దోషుల్ని విమానయానం నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని భావిస్తున్నామనీ కేంద్ర మంత్రి మాట. భవిష్యత్తుకు పనికొచ్చే ఆ చర్యల మాటెలా ఉన్న వర్తమానంలో తక్షణ మార్గాంతరమేమిటన్నదే ఇప్పుడు ప్రశ్న. 2014 %-% '17 మధ్య అంతా కలిపి 120 బాంబు బెదిరింపులే రాగా, ఇప్పుడు ఒక్కవారంలోనే 100కు పైగా బెదిరింపులు రావడం గమనార్హం. విమానాల దారి మళ్ళింపు, తక్షణ ల్యాండింగ్ వల్ల అయ్యే ఇంధన వృథా ఖర్చు, వగైరాలతో ప్రతి బెదిరింపు కాల్ వల్ల ఎయిర్‌లైన్స్‌కు రూ. 3 కోట్ల పైగా నష్టమట! ప్రయాణికుల్లో భయాందోళనల్ని పెంచడంతో పాటు ప్రయాణంలో ఆలస్యంతో కీలకమైన పనులు దెబ్బతినడం లాంటివి సరేసరి. రద్దీ ఎక్కువగా ఉండే పండగ సీజన్ కావడంతో కష్టం, నష్టం ఎక్కువ. ఒక్క వారంలోనే వంద బెదిరింపులు వచ్చాయంటే భద్రతా వ్యవస్థలు, సైబర్ సెక్యూరిటీలు ఏం చేస్తున్నట్టు? ఇప్పటి వరకు ఒక మైనర్‌నీ, అతని తండ్రినీ మాత్రమే అరెస్ట్ చేసినట్టు వార్త. నింది తుల్ని వేగంగా కనిపెట్టి, కఠినచర్యలకు ఎందుకు దిగడం లేదు? అయితే ముష్కరులు, తీవ్రవాదులు వర్చ్యువల్ ప్రైవేట్ నెట్‌వర్క్‌ల ద్వారా ఈ నకిలీ బెదిరింపు కాల్స్ చేస్తున్నారు. దాంతో, వారున్న లొకేషన్ కనిపెట్టలేని పరిస్థితి. ఈ సవాలును అధిగమించేందుకు మార్గాలు అన్వేషించాలి. నిజానికి, విమాన సర్వీసులకే కాదు... కొద్ది నెలలుగా రైల్వేలకూ ఈ బెడద తప్పడం లేదు. రైల్వే ట్రాకుల మీద రాళ్ళు, గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్ నింపిన సీసాల లాంటివి దుండగులు పెడుతున్న ఘటనలు చూస్తున్నాం. ఆ మధ్య అనేక చోట్ల వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను లక్ష్యంగా చేసుకొని రాళ్ళు విసిరిన ఉదంతాలూ చూశాం. ఈ చర్యల వెనుక పెద్ద పన్నాగమే ఉందని విశ్లేషకుల మాట. దేశంలో విమానయాన రంగం వేగంగా దూసుకుపోతోంది. ఒక్క 2023లోనే 15.2 కోట్ల మంది దేశంలో విమానయానం చేశారు. అలాంటిది... ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భారత వైమానిక రంగాన్నీ, రైల్వేలనూ గనక అప్రతిష్ఠ పాల్జేస్తే, ఆర్థిక నష్టంతో పాటు భూమి మీదైనా, ఆకాశంలోనైనా సురక్షితంగా ప్రయాణం చేయలేమనే భీతిని దేశ, విదేశీ ప్రయాణికుల్లో పెంచాలన్నది కుట్ర. భయం పెంచి, ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి విద్రోహ చర్యలను తక్షణం అరికట్టాలి. చిత్రమేమిటంటే, ఐరోపా గగనతలంలోనూ భారత విమానయాన సంస్థలకు బెదిరింపులు వస్తున్నాయి. భారత ప్రభుత్వం, గూఢచర్య వ్యవస్థలు ఈ వ్యవహారాన్ని తేలికగా తీసుకుంటే పెను ప్రమాదమే! భారత్‌కు తీరని నష్టం కలిగించడమే ధ్యేయంగా పెట్టుకొన్న ఖలిస్తానీ తీవ్రవాది గురుపత్‌వంత్ సింగ్ పన్నూ ఎయిరిండియా విమానాలను పేల్చేస్తామంటూ గత ఏడాది నవంబర్ లోనూ ఇలానే బెదిరింపులకు దిగాడు. అతను, అతని అనుచరుల ఆనుపానులు, దుశ్చర్యలు తెలిసినప్పటికీ అమెరికా గూఢచారి వ్యవస్థ ఎఫ్‌బీఐ లాంటివి కళ్ళు మూసుకొని, వారిని కాపాడుతూ వస్తుండడమే విషాదం. మరోపక్క దేశీయ విమానాల్లో సిక్కు ప్రయాణికులు కృపాణాలతో ప్రయాణించడాన్ని నిరోధించేందుకు సుప్రీమ్ కోర్టు సైతం నిరాకరించడంతో, పన్నూ లాంటి వారు దాన్ని అవకాశంగా తీసుకొంటే కష్టమే. ఈ ఖలిస్తానీ తీవ్రవాదులు ఒకటికి రెండు తీవ్రవాద బృందా లను కలుపుకొనిపోతే పెను ప్రమాదమే. దాదాపు పాతికేళ్ళ క్రితం 2001 సెప్టెంబర్ 11న తీవ్ర వాదులు విమానాల హైజాక్‌తో అమెరికాలోని ప్రపంచ వాణిజ్య కేంద్రం జంట భవనాల కూల్చి వేతతో సహా 3 వేల మంది మరణానికి కారణమైన '9/11' ఘటనను విస్మరించలేం. ఈ పరిస్థితుల్లో ఈ ముష్కరమూకలకు పరోక్షంగా అండగా నిలుస్తున్న అమెరికా, కెనడాలకు పరిస్థితిని వివరించి, దేశ సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకొనే దిశగా భారత ప్రభుత్వం కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలి. మన ప్రయాణ వ్యవస్థలతో పాటు పౌరుల భద్రత అత్యంత ప్రధానమని తెలియజెప్పాలి. అవసరమైతే అంతర్జాతీయ న్యాయస్థానాన్నీ, ఐరాస భద్రతా మండలినీ ఆశ్రయించాలి. అదే సమయంలో కొద్దివారాల పాటు టెక్నాలజీని తమ చేతుల్లోకి తీసుకోవడం వల్లే ముష్క రులు '9/11' ఘటనకు పాల్పడగలిగారని మర్చిపోరాదు. సాంకేతికంగా ముష్కర చేష్టలకు వీలు కల్పించే ట్రాన్సీవర్స్ లాంటి సాంకేతిక సామగ్రిని ఆన్‌లైన్‌లో అమ్మడాన్ని తక్షణం నిషేధించడం అవసరమని నిపుణుల సూచన. అన్నిటి కన్నా ముఖ్యంగా యుద్ధ ప్రాతిపదికన మన విమాన, రైల్వే భద్రతా వ్యవస్థలను పునఃపరిశీలించి, సరికొత్త సవాళ్ళకు అనువుగా పటిష్ఠం చేయాలి. అత్యవసర పరిస్థితిలో అనుసరించాల్సిన ప్రామాణిక ఆచరణ విధానాలను (ఎస్‌ఓపీ) సిద్ధం చేయాలి. అదే సమయంలో అన్ని ఎయిర్‌లైన్స్, వివిధ దేశాల వైమానిక రంగాలు ఒక్కటై, సమాలోచనలు జరపాలి. పెరుగుతున్న ముప్పును పరస్పర సహకారం, సమన్వయంతో ఎలా ఎదుర్కోవాలో చూడాలి.






# ఎన్నికల్లో ఎన్ని పోలికలో..!

అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా సాగుతున్నది. అమెరికాలో ఈ మధ్య నెల రోజులు గడిపిన నాకు భారత్, అమెరికాల మధ్య ఎన్నికల ప్రచార తీరులో అనేక పోలికలు ఉన్నట్టుగా అనిపించింది. ఆరోపణలు, ప్రత్యారోపణలు, బురదజల్లడాలు, విషం కక్కడాల వంటివి ఉమ్మడి లక్షణాలుగా భావించవచ్చు. అయితే అక్కడ కొంచెం ఇంకా మర్యాదామన్ననలు పాటిస్తుంటే, ఇండియాలో మాత్రం ప్రత్యర్థిని తక్కువచేసి చూపడానికి హద్దులుండవు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను మన దేశ ప్రధాని నరేంద్ర మోదీతో సులభంగానే పోల్చవచ్చు. ఇద్దరూ డెబ్బయ్యో వడిలో ఉన్నారు. కాకపోతే ట్రంప్ ఓ నాలుగేండ్లు పెద్ద. మోదీ రోజూ యోగా లాంటివి చేస్తూ ఆరోగ్యంతో ఉంటారు. కానీ, 75 ఏండ్ల ట్రంప్ అంత దిట్టంగా కనిపించరు. ఆసక్తికర విషయం ఏమంటే ట్రంప్, మోదీ ఇద్దరూ ఎన్నికల్లో దేవుని ప్రస్తావన తెస్తారు. ఇక ఎన్నికలకు కొన్ని రోజులే ఉన్నాయి. ఎవరు వైట్‌హౌస్ విజేత అవుతారో అప్పుడే చెప్పగలిగే పరిస్థితి లేదు. ప్రత్యర్థులు ఇద్దరూ చురుకైన వాళ్లే. తక్షణ ప్రతిస్పందనను ఇస్తున్నవాళ్లే. వారి తరహాలోనే నరేం ద్ర మోదీ, రాహుల్‌గాంధీ ముఖాముఖి ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉన్నదా అని ఆలోచిస్తే గమ్మత్తుగా అనిపిస్తుంది. వారంత నిశ్చయంగా నిబ్బరంగా ఒకరినొకరు విమర్శించుకుంటూ చర్చను కొనసాగించగలరా? జాతీయత, భద్రత, ప్రజా ప్రాముఖ్యానికి సంబంధించిన అంశాలను వారు చర్చించగలరా? కానీ, ఇద్దరూ అందుకు సిద్ధపడతారని చెప్పలేం. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో మోదీని రాహుల్ గాంధీ చర్చకు పిలిచినా ఏమీ జరగలేదు. అమెరికా అధ్యక్ష అభ్యర్థులు ఒకరినొకరు దారుణంగానే తిట్టుకుంటున్నారు. కమలా హ్యారిస్ బైడెన్ కన్నా ఘోరమని, బలహీనురాలు, అసమర్థురాలు అని ట్రంప్ విమర్శిస్తున్నారు. కాగా, కమల తన ప్రత్యర్థిని అబద్ధాలకోరు అంటున్నారు. రాహుల్ గాంధీ, నరేంద్ర మోదీ రెండున్నర గంటల పాటు ఒకే వేదికపై ఏకబిగిన చర్చించగలరా? లోక్‌సభలోనే ఇద్దరూ ముఖాముఖిగా ఎక్కువసేపు కూర్చున్న దాఖలాలు అయితే లేవు. ఇక భారతదేశంలో ఆయా రాష్ట్రాన్ని బట్టి, ప్రాంతాన్ని బట్టి అంశాల ఎంపిక జరుగుతుంటుంది. ప్రసంగాలలో అత్యధిక సమయం అవతలివారిపై బురద చల్లడానికే కేటాయిస్తుంటారు. మిగిలినది ఏదైనా ఉంటే చెంచాలు దానిని విజయవంతంగా పూర్తిచేస్తారు. అమెరికాలోని మీడియా సంస్థలు మన ఛానళ్ల తరహాలోనే తమ తమ పక్షపాత ధోరణులు కలిగి ఉన్నాయి. కమలా హ్యారిస్ 60 నిమిషాల పాటు సీబీఎస్ న్యూస్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. వండివార్చారని ట్రంప్ ఆరోపిస్తున్నారు. అంతేకాదు కాంగ్రెస్ ముందు విచారణకు సీబీఎస్ న్యూస్‌ను రప్పిస్తానని కూడా బెదిరిస్తున్నారు. ఇక భారతదేశంలోనూ టీవీ చానళ్లు ఏదో ఒక పార్టీ వైపు మొగ్గడం, అత్యధికం పాలక పక్షానికే జై కొట్టడం తెలిసిందే. అతి పురాతన ప్రజాస్వామ్యమైన అమెరికాకు, అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌కు ఎన్నికల ప్రచా రం విషయంలో చాలా పోలికలున్నాయి. రెం డు దేశాల్లో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదం లో పడ్డాయనే మాటలు పదేపదే వినిపిస్తుంటాయి. బీజేపీ ఎన్నికల్లో అక్రమాలు చేస్తున్నదని, రాజ్యాంగం మార్చేందుకు ఎత్తుగడలు వేస్తున్నదని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అదే తరహాలో డొనాల్డ్ ట్రంప్ గత ఎన్నికల తీర్పును ఇప్పటికీ ఒప్పుకోనేలేదు. ఇండియాలో లాగే అమెరికాలోనూ తాయిలాలు ప్రకటించే సంస్కృతి బాగానే వర్ధిల్లుతున్నది. సమాజంలోని చిన్న వ్యాపారులు, యువత, మహిళలకు, ఇండ్లు లేనివారికి అన్నీ సమకూరుస్తామని అభ్యర్థులు ఇద్దరు హామీలు గుప్పించేస్తున్నారు. కమల హ్యారిస్ అయితే కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే వారికి 50 వేల డాలర్లు రాయితీగా ఇస్తానని వాగ్దానం చేశారు. మొదటిసారిగా ఇల్లు కొంటున్నవారికి 25 వేల వరకు సహాయం అందజేస్తామని చెప్తున్నారు. భారత్‌లో ఎక్కువ ఓట్లు పొందేందుకు పార్టీ నేతలు సరిహద్దుల్లో చొరబాట్లకు మీరు కారణమంటే మీరు కారణమని ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడం మనం చూస్తుంటాం. ఈ చొరబాటు అనేది బంగ్లాదేశ్‌లోని పరిస్థితుల కారణంగా ఇండియాలోకి శరణార్థులుగా వచ్చిన రోహింగ్యాల చుట్టూనే తిరుగుతుంది. వారు మనదేశంలో భద్రతకు ముప్పుగా పరిణమిస్తున్నారనే వాదనలూ వినిపిస్తుంటాయి. అమెరికా అంతకంటే పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నది. చట్ట విరుద్ధమైన చొరబాట్లు బైడెన్ పరిపాలనలో తారస్థాయికి చేరాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. కోటి పది లక్షల మంది కాందిశీకులను ఎలా వెనుక పంపిస్తారని నిలదీస్తున్నా రు. వెనిజులా తదితర దేశాల నుంచి అమెరికాకు నేర స్థులు వలస రావడం వల్ల ఆయా దేశాల్లో నేరాలు తగ్గాయని ఆయన వాదన. ఓట్ల కోసమే డెమొక్రాట్లు కాందిశీకులను రానిస్తున్నారని అంటారాయన. అది చాలదన్నట్టుగా స్ప్రింగ్ ఫీల్డ్‌లో స్థిరపడిన కాందిశీకులు అక్కడి ప్రజలు పెంచుకునే కుక్కలు, పిల్లులను తినేస్తున్నారని వింతైన ధోరణిలో మాట్లాడారు. అయితే ఈ విషయాన్ని మీడియా తిరస్కరించింది. ఈలోగా చొరబాటుదారులు, జంతువులకు సంబంధించిన అనేక మీమ్‌లు సోషల్ మీడియాను ముంచెత్తాయి. ఇక చీలిక రాజకీయాల గురించి ప్రత్యర్థి పార్టీలు ఆరోపించుకోవడమనేది అమెరికాలో, భారత్‌లోనూ ఉన్నది. ఇండియాలో కులవ్యవస్థ అయితే అమెరికా లో జాతి వివక్ష అంశాలుగా ఉంటాయి. కమలా హ్యారిస్ తండ్రి ఆఫ్రో-జమైకన్, తల్లి భారతీయ మూలాలున్న వ్యక్తి. తాను సాధారణ స్థాయి నుంచి పైకి వచ్చానని ఆమె చెప్పుకుంటుంటారు. ట్రంప్ విధానాలు వివక్షపూరితమైనవని, నల్లజాతి వారి పట్ల ఆయనకు వ్యతిరేకత ఉన్నదని, తాను గనుక అమెరి కా అధ్యక్ష పదవిని గెలిస్తే వారందరి సంక్షేమం కోసం విధానాలు, కార్యక్రమాలు తీసుకొస్తానని వాగ్దానం చేస్తున్నారు. మోదీ తాను చాయ్‌వాలా అని గతంలో పదేపదే చెప్పుకున్న సంగతి ఈ సందర్భంగా గుర్తుకు రాక మానదు. ఇలా ఎన్నో పోలికలు ఉన్నట్టుగా కనిపిస్తున్నప్పటికీ భిన్నత్వాలకూ కొదవేం లేదు. అయితే మన దేశంలో ఎన్నికల ఫలితాలు సత్వరమే, అంటే అమెరికా కన్నా చాలా ముందుగా వెలువడుతుంటాయి. ఇది మనం కొద్దిగా గర్వించాల్సిన విషయం. అమెరికా ఇన్నాళ్లయినా ఆ స్థాయికి మాత్రం రాలేకపోయింది.

# ఈ భేటీ శుభ పరిణామం



అయిదేళ్ల తర్వాత నైరుతి రష్యాలోని కజన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల మధ్య బుధవారం ద్వైపాక్షిక సమావేశం జరిగింది. బ్రిక్స్ శిఖరాగ్ర భేటీ సందర్భంగా రెండు దేశాల అధినేతల మధ్యా చర్చలు జరగటం శుభపరిణామం. డెస్పాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో ఇరు దేశాల సైన్యాల గస్తీకి రెండురోజుల క్రితం అవగాహన కుదరటంతో అధినేతల భేటీ సాధ్యమైంది. ఈ విషయాన్ని మన విదేశాంగ మంత్రి జైశంకర్ సోమవారం ప్రకటించటం... దానికి అనుగుణంగా చైనా వైపునుంచి కూడా ప్రకటన జారీకావటంతో వాతావరణం తేలికపడింది. అయితే గతాన్ని అంత తేలిగ్గా మరిచిపోరాదు. సరిగ్గా అయిదేళ్లనాడు ఇదే నెలలో తమిళనాడులోని మహాబలిపురం వేదికగా ఇరు దేశాధినేతలూ కలుసుకోగా ఆ తర్వాత ఏడాది తిరగకుండానే సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి చైనా తన నైజం చాటుకుంది. దాంతో ఇరు దేశాల సంబంధాలూ కనీవినీ ఎరుగనంతగా దెబ్బతిన్నాయి. నిజానికి అంతక్రితం 2018లో మోదీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సంప్రదింపుల కోసం వూహాన్ తరలివెళ్లిన నాటికే డోక్లాంలో రెండు దేశాల సైనికుల మధ్యా 73 రోజులపాటు ఘర్షణ వాతావరణం కొనసాగింది. డోక్లాం చిన్న అపశ్రుతి మాత్రమేనని, అంతా చక్కబడిందని అనుకుని మహాబలిపురంలో జిన్‌పింగ్‌కు ఘనమైన ఆతిథ్యం అందించిన కొద్దికాలానికే మళ్లీ సరిహద్దుల్లో సమస్యలు తలెత్తాయి. 2020 ఏప్రిల్‌లో చైనా సైనికులు వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ)ను అతిక్రమించి గాల్వాన్ లోయలో చొరబాట్లకు పాల్పడ్డారు. తూర్పు లద్దాఖ్‌లోని ప్యాంగ్యాంగ్, డెస్పాంగ్, హాట్‌స్ప్రింగ్స్ తదితరచోట్ల ఆక్రమణలకు దిగి అక్కడ మన సైనికులు గస్తీ తిరగడానికి వీల్లేదని పేచీకి దిగారు. కర్రలు, ఇనుపరాడ్లతో మన జవాన్లపై దాడికి దిగి 21 మంది ఉసురు తీశారు. అంతంతమాత్రంగా సాగుతూవచ్చిన సంబంధాలు కాస్తా ఆ తర్వాత పూర్తిగా పడకేశాయి. సరిహద్దు వివాదాలపై ఇరు దేశాల సైనిక కమాండర్ల మధ్య సంప్రదింపులు జరుగుతున్నా, అడపా దడపా సేనల ఉపసంహరణ జరిగినా మునుపటి సాన్నిహిత్యం లేదు. రెండు దేశాల విదేశాంగ మంత్రులూ 2020 సెప్టెంబర్‌లో సమావేశమై ఉద్రిక్తతల ఉపశమనానికి పంచసూత్ర పథకం రూపొందించారు. రక్షణ మంత్రుల స్థాయిలో కూడా చర్చలు జరిగాక వివాదాస్పద ప్రాంతాల నుంచి సైన్యాలను ఉపసంహరించుకోవాలన్న నిర్ణయం కూడా తీసుకున్నారు. కానీ సమస్యలు పూర్తిగా సమసిపోలేదు. 2022లో బాలిలో జరిగిన జీ%-%20 శిఖరాగ్ర సదస్సు, నిరుడు జోహన్నెస్ బర్గ్‌లో నిర్వహించిన బ్రిక్స్ అధినేతల సదస్సు సందర్భాల్లో మోదీ, జిన్‌పింగ్‌లు కలిసిన మాట వాస్తవం. అయితే అవి ముక్తసరి, మర్యాదపూర్వక భేటీలు మాత్రమే. ఆ తర్వాత ఎల్‌ఏసీలో పరిస్థి తులు స్వల్పంగా మెరుగుపడ్డాయి. అయినా మన హిమాచల్‌ప్రదేశ్ గ్రామాలకు చైనా తనవైన పేర్లు పెట్టడం, సరిహద్దుల్లో కొత్త గ్రామాలు సృష్టించటంవంటి గిల్లికజ్జాలకు మాత్రం కొదవలేదు. ఎల్‌ఓసీలో 45 ఏళ్లుగా ఇరు దేశాల సైనికులూ నిరంతరాయంగా గస్తీ కొనసాగిస్తున్న చోటులో చైనా దళాలు ఆక్రమణలకు దిగి ఇక్కడ గస్తీ కాయొద్దంటూ అభ్యంతరపెట్టడంతో 2020లో కొత్త వివాదం మొదలైంది. ఇలా మన జవాన్లు ఉండే చోటుకొచ్చి కవ్వింపులకు దిగి ఎదురుదాడి చేయ టమో, మానటమో మనవాళ్లే తేల్చుకోవాల్సిన స్థితి కల్పించటం చైనా మొదలెట్టిన కొత్త వ్యూహం.

# కోటి నిధులు చెత్తమయం...!!



చెత్తరిక్షాల అడ్రస్ గల్లంతు...!!
పంచాయతీలకు వందల్లో అందజేస్తే..పదుల్లో కూడా కనబడట్లే..!!
**566 పంచాయతీలకు 734 చెత్త రిక్షాలు కేంద్రం సర్కార్ పంపిణి ..!!**
ట్రాక్టర్ రాకతో కనుమరుగైన చెత్త రిక్షాలు...!!
పంచాయతీ రాజ్ శాఖ అధికారుల నిర్వహణ లోపమే కారణమా...??
కోటి నిధులు చెత్తపాలు చేసిన అధికారులపై చర్యలు తీసుకునేనా...??
గతంలో నిధులైతే మాకెందుకులే అని వదిలేస్తారా...??

**నాది అనుకుంటే ఎవడైనా చేయివేస్తే ఊరుకుంటారా.. అదే ప్రభుత్వానిది అయితే ఏమైపోయినా పట్టించుకోరు..పంచాయతీకి చెందిన చెత్త రిక్షాలే అందుకు ఉదాహరణ.కేంద్ర సర్కార్ కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి గ్రామ పంచాయతీలకు చెత్త రిక్షాలు ఇచ్చింది.. అయితే వాటిలో చాలా వరకూ కానరావడంలేదు.కొన్ని మూలకు చేరగా మరికొన్ని అడ్రస్ గల్లంతైంది..ఏమయ్యాయా అని ఆరా తీసినా అక్కడ మూలన పడి ఉంటాయి అని చెబుతున్నారు కానీ అక్కడ చెత్త తప్ప ఏమీ ఉండడంలేదు. కనీస నిర్వహణ లేక ఏ పంచాయతీలోనూ కానరావడంలేదు. దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైంది.ఇకనైనా అధికారులు స్పందించి వాటి లెక్క తేల్చాలి ఉందని జిల్లా ప్రజలు కోరుతున్నారు**





**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వేలలో ఖర్చుపెట్టి గ్రామపంచాయతీకు స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చెత్త రిక్షాల పంపిణీ చేస్తే అధికారుల నిర్వహణ లేక ప్రజాధనం దుర్వినియోగమవుతున్నా పట్టించుకునే వారే కానరావడంలేదు. పారిశుధ్య నిర్వహణకు వేల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసి పంపిణి చేసిన చెత్త రిక్షాలు చిన్న చిన్న మరమ్మతులతో మూలకుచేరినా అలాగే వదిలేశారు.తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు ఏర్పాటు చేయడంతో రిక్షాలు పనికిరాకుండా మూలన పడేశారనే విమర్శలు వెలివెత్తుతున్నాయి గ్రామాల్లో రూ.12వేల నుంచి రూ.15 వేల చొప్పున రిక్షాలకు ఖర్చుచేయగా ఆయా గ్రామపంచాయతీల్లో మరమ్మ తులకు గురై మూలపడి ఉన్నాయి. ప్రస్తుతం అన్ని గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్ల ద్వారానే చెత్త సేకరణ చేపడుతుండడంతో ప్రజాధనం పూర్తిగా వృధా అయినట్లు పలువురు పేర్కొంటున్నారు.

**జిల్లాలో 734 చెత్త రిక్షాల పంపిణి...!!**

వికారాబాద్ జిల్లాలో గతం 566 గ్రామ పంచాయతీలకు స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం సుమారు 734 చెత్త రిక్షాలు ఒక్కో గ్రామ పంచాయతీకి రెండు పంపిణి చేసింది.వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఆరు నెలలకే ఒక్కొక్కటిగా మూలనపడ్డాయి.ప్రస్తుతం 734 వేలు రిక్షాలు ఎక్కడ ఉన్నాయనేది అధికారులకు తెలియదు.. ఎందు కంటే ఏ పంచాయతీలోనూ కానరావడంలేదు. కొన్ని పంచాయతీల్లో మాత్రం తుప్పుపట్టి మూలనపడి ఉన్నాయి. కొన్ని పంచాయతీల్లో మాత్రం మాయమైపోయాయి.ఈ రిక్షాలపై ఆరాతీసే అధికారే లేరా అని ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి.

**నిర్వహణ లోపం...!!**

గ్రామాల్లో ప్రతి సందుల్లోకి,ప్రతి ఇంటికి వెళ్లి చెత్తసేకరించేందుకు వీలుగా ఉంటుందన్న ఉద్దేశంతో పంచాయతీల్లో ఆయా గ్రామాల జనాభా పాతిప్రదికన చెత్త రిక్షాలను కొనుగోలు చేశారు.అయితే పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వ్యక్తిగత పర్యవేక్షణ లేకపోవడం కారణంగా రిక్షాలు మాయమైపోయాయి.అయినా కనీస వాటి గురించి ఆరా తీసేవారే కరువయ్యారు. కొన్ని పంచాయతీల్లో రిక్షాలు మూలకు చేరితే మరికొన్ని పంచాయతీల్లో మాత్రం కానరావడంలేదు. ఇవి ఏమి అయిపోయాయనేది అంతు చిక్కని ప్రశ్నగా మిగిలిపోయిందనే చెప్పుకోవచ్చు.

**అధికారులు ఆరా తీసేనా...వదిలేసేనా...??**

స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా వికారాబాద్ జిల్లాలో సుమారు 734 చెత్త రిక్షాలు ఎక్కడ ఉన్నాయి ఎలా ఉన్నాయి..? అనే విషయంపై అధికారులు ఆరా తీస్తారా..?? లేదా వదిలేస్తారా..? ప్రజాధనం కోటి రూపాయలు చెత్తమయం అయినా కూడా ఎందుకు సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఇకనైనా సమగ్ర విచారణ జరిపి కోటి రూపాయలు నిధులు కావడానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## ఊరురా సంత్ గాడ్గే బాబా మహారాజ్ విగ్రహాలు ప్రతిష్ఠించాలి : నడిమింటి శ్రీ నివాస్

### స్వచ్ఛ భారత్ పితామహుడు గాడ్గే బాబాకు భారత రత్న అవార్డు ఇవ్వాలి ? గోపి రజక

**మహబూబ్నగర్,అక్టోబర్27(క్రైమ్ మిర్రర్):** స్వచ్ఛ భారత్ పితామహుడు,143 స్కూల్స్ నిర్మించి విద్య యొక్క ప్రాధాన్యతను చాటిచెప్పిన మహనీయుడు, మూఢనమ్మకాలను పారద్రోలి దళితులను చైతన్య పరిచిన దళితోద్ధారకుడు సంత్ గాడ్గే బాబా మహారాజ్ విగ్రహాలను ఊరూరా పెట్టాలని నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్ అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు సి.రాజు, జిల్లా యూత్ అధ్యక్షులు బుద్ధారం శివకుమార్,పట్టణ అధ్యక్షులు సి.నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా నాయకుల సమావేశానికి విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే పీఏ ఎల్లంగారి భారత్,నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగల యాదగిరి,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక బీ ముఖ్యఅతిథులుగా ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సి.చంద్రమౌళి హాజరయ్యారు . ఈసందర్భంగా జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ మహారాష్ట్ర అమరావతి జిల్లా షేణగావ్ గ్రామంలో సక్కుబాయి ,ఝింగరాజి దంపతులకు 23 ఫిబ్రవరి 1876 నడేబూజీ జన్మించారు. నిరక్షరాస్యుడైన డేబూజీ 143 స్కూల్స్,అనాదాశ్రమాలు, వసతి గృహాలు, బాలిక పాఠశాలలు , కుష్టు రోగులకు చికిత్స,గోశాలలు నిర్మించారు.అనేక కీర్తనలతో ప్రజలను చైతన్యవంతులను చేసేవారు ముఖ్యంగా "గోపాలా గోపాల దేవకి నందన గోపాల" అనే కీర్తన ప్రాచుర్యంలో ఉన్నది.




డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సంత్ గాడ్గే బాబాను తన గురువుగా ప్రకటించుకున్నారు.అంతటి గొప్ప వ్యక్తి సంత్ గాడ్గే బాబా మహారాజ్ కు భారత రత్న ఇచ్చి గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా నాయకుల సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ ,జిల్లా యూత్ కార్యదర్శి మనోహర్, పట్టణ గౌరవ అధ్యక్షులు యాదేశ్ కుమార్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మడెలయ్య నాగేష్,పట్టణ ఉపాధ్యక్షులు బాలు బండార్, ఉద్యోగ సంఘం నాయకులు సతీష్,సభ్యులు గోపాల్ ,యాదయ్య, నరసింహ, జెలనీల యాదయ్య, కందనోల్ తిరుమలయ్య, జెలానీల నవీన్, ఎస్ కేశవులు, శ్రీశైలం, కొత్తపల్లి నరసింహ తదితరులు హాజరయ్యారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండల కేంద్రంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు పల్లెర్ల యాదయ్య ఇటీవల మృతి చెందగా మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు ఐటిపాముల రవీంద్ర 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సుధాకర్, పల్లెర్ల రామచంద్రం, పనుమటి కిషన్, పల్లెర్ల గణేష్, పల్లెర్ల మత్స్యగిరి, పల్లెర్ల సహదేవ్, పల్లెర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### శిబిరాన్ని ప్రారంభించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్

**క్రైమ్ మిర్రర్, ములుగు(ప్రతినిధి):** జిల్లా కేంద్రంలో ఆదివారం అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో ఉచిత బిపి, షుగర్, ఈసీజీ వంటి ఇతర రక్త పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరానికి పట్టణ ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజకుమార్, జనరల్ మేనేజర్ సుమన్ రావు, హాస్పటల్ సిబ్బందిలు పాల్గొన్నారు. కాగా, నూతనంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన బాదం ప్రవీణ్ ను ఈ సందర్భంగా సన్మానం చేశారు.

## ఆర్థిక సహాయం అందజేత

### అంతటి పారిజాత నరసింహ గౌడ్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం లోని ఏస్ సీ కాలనీకి చెందిన మేడి సాయమ్మ అనారోగ్యంతో మృతి చెందగా దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేసి సహాయం అందజేయమని ఎమ్మెల్యే వేముల.వీరేశం తెలపడంతో 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వెల్మినేడు పి ఎ సి ఎస్ చైర్మన్ ఏనుగు రఘుమ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్కంటి సత్తి రెడ్డి తాజా మాజీ దేశ బోయిన మల్లమ్మ-పాపయ్య మాజీ అధ్యక్షులు టేకుల అంజిరెడ్డి , మాజీ వార్డ్ సభ్యులు మేడి వరలక్ష్మి- మల్లేష్ ,కాటం సత్తయ్య, డైరెక్టర్లు మామిడి శ్రీరాములు, మేడి అచ్చమ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కూరాకుల సురేష్, చింతకింది వెంకటేష్, అంశల శ్రవణ్ కుమార్, కొరవని చెన్నయ్య, చిరగొని శ్రీశైలం, జంజరాల మల్లయ్య, మంకాల శ్రీను, నందిపాటి యాదయ్య, దొంద యాదయ్య, గోలి నరేష్, గోలి అరవింద్, అరూరి శివ, బైకానీ స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణకారుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

### స్వర్ణకారుల జిల్లా అధ్యక్షుడు బాలాచారి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** కార్పొరేట్ జ్యువెలరీ షాప్‌ల మూలంగా ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూతనందించాలని, స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని స్వర్ణకార సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే చేతివృత్తులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని భావించి ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన స్వర్ణకారులకు రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. కార్పొరేట్ తరహాలో నూతన జ్యువెలరీ షోరూంలు విరివిగా ఏర్పడటంతో స్వర్ణకార కుటుంబాలకు పనులు లేక రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న ఫై మెన్ కమిటీ రిపోర్ట్‌ను యథాతథంగా అమలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరిగా ఇక్కడా స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. జీవో 272 లోపాలను సవరించి పటిష్టంగా అమలు చేయాలని, స్వర్ణకారులపై పోలీసు వేధింపులను అరికట్టాలని అన్నారు. పుస్తె, మెట్టెలు, ప్రధాన ఉంగరాలు, లక్ష్మీ రూపులు తదితర పనులను స్వర్ణకారులే చేసే విధంగా జ్యువెలరీ షాపుల్లో వాటిని అమ్మకుండా ప్రభుత్వం జీవో తీసుకురావాలని కోరారు. స్వర్ణకార వృత్తి చేస్తూ అకాల మరణం చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, స్వర్ణకారులకు రూ.5000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# దీపావళి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలి...

## బాణాసంచాలు కాల్చే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి...

## దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణుల ఆశీర్వాదంతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి...

## దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు : కురుమేటి రవి ప్రసాద్...

**దేవరకొండ టౌన్ అక్టోబర్ 27 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ నియోజకవర్గం ప్రజలు దీపావళి పండుగ నివాలీలు, మరియు నోములు ఏరోజు జరుపుకోవాలనే విషయాలను శనివారం రోజు దేవరకొండ బ్రాహ్మణ సంఘం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చర్చించి స్థానిక మద్దెలమ్మ దేవాలయంలో సంఘం సహాయ కార్యదర్శి ఆలయ పూజారి గంపాశశికుమార్ శర్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కురుమేటి రవి ప్రసాద్ మాట్లాడుతూ...... దీపావళి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలని బాణాసంచాలకు దూరంగా ఉండాలని పిల్లలను తల్లిదండ్రులు దగ్గరగా ఉండి బాణాసంచా కల్పించాలని దీపములు వెలిగించి అందరూ బాగుండాలని కోరారు అదేవిధంగా 31/10/2024 గురువారం రోజున నివాళిలు మరియు1/11/2024 శుక్రవారం రోజున కేదారేశ్వర నోములు నోచుకోవాలని ఎవరైనా పాత నోములు నోచుకోవాలన్నా గురువారం మధ్యాహ్నం తర్వాత నోముకోవచ్చు అని చెప్పారు ఈ సంవత్సరం స్వాతి కార్తె వచ్చినందున కొత్త నోములు ఉన్నాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ సహాయ కార్యదర్శి గంపా శశి కుమార్ శర్మ సురభి ప్రభాకర్ శర్మ సురభి సత్యనారాయణ శర్మ సురభి శ్రీ చరణ్ పసునూరి నరహరరావు, సంఘ సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి తదితర బ్రాహ్మణులు పాల్గొన్నారు..



# ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శిగా అప్పిశెట్టి సంతోష్



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండలం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నికలను దేవిశ్రీ గార్డెన్లో నిర్వహించారు. నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శిగా వలిగొండ మండల కేంద్రానికి చెందిన అప్పిశెట్టి సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సంఘం పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.

# మూసీ ప్రక్షాళన ప్రజా చైతన్య యాత్ర విజయవంతం

## కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్





**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ పునర్జీవనం కోసం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మూసీ ప్రక్షాళన ప్రజా చైతన్య యాత్ర చేపట్టడం జరిగింది. కాగా ఈ ప్రజా చైతన్య యాత్రకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున చీమలదండులా కదిలి రావడంతో ప్రజా చైతన్య యాత్ర విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది. భువనగిరి నియోజకవర్గం లోని మూసీ పరివాహక ప్రాంతాల్లో మూసీ కాలుష్యంతో రైతుల మత్స్యకారుల ఇబ్బందులను చూసి మూసీ ప్రక్షాళనకై ప్రభుత్వం చేపట్టిన మూసీ పునర్జీవనం కార్యక్రమంలో తాను కూడా ఒక భాగం కావాలని ఇక్కడి ప్రాంత రైతుల, ప్రజల మూసి కష్టాలను తొలగించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజా చైతన్య యాత్ర చేపట్టగా మూసీ పరివాహక ప్రాంత రైతులు, ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావడంతో మూసీ కాలుష్యంతో ఇక్కడి ప్రాంత రైతులకు, ప్రజలకు మూసి ప్రక్షాళన ఎంత అవసరం తెలియజేస్తుందని మూసీ ప్రక్షాళన జరిగే వరకు కృషి చేస్తూనే ఉంటానని, ప్రతిపక్షాలు మూసీ పునర్జీవనం, మూసీ ప్రక్షాళనపై అనవసరపు అబద్ధపు మాటలు చెప్పవద్దని మూసీ ప్రక్షాళనలో ప్రతిపక్షాలు కూడా భాగస్వాములు కావాలని ఆయన అంటున్నారు. మూసీ ప్రక్షాళన ప్రజా చైతన్య యాత్రకు తరలివచ్చిన రైతులకు, ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలసిన శంకరపల్లి మండల పి ఎ సి ఎస్ డైరెక్టర్ కాడి గారి రాజశేఖర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన " ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి యూ టి ఎఫ్ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శంకర్ పల్లి మండల గ్రంథాలయాన్ని ఆధునికరించి, మౌళిక వసతులు కల్పించి యువత, విద్యార్థులు పోటీ పరీక్షలకు చదువుకునేలా మార్చాలని విన్నవించడం జరిగింది. మహాలింగాపురంలో గ్రంథాలయంల ఏర్పాటు, శంకర్ పల్లి మండలంలో ఉన్న అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో పుస్తకాలు అందించి గ్రంథాలయాలను అభివృద్ధి చెయ్యాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకరపల్లి మండల పి ఎ సి ఎస్ డైరెక్టర్ కాడి గారి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం డి. మునీర్ పాషా, శంకర్పల్లి మండలం అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి , జిల్లా బాధ్యులు నారాయణ, సుదర్శన్, మోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మొగులయ్య, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో డివిజన్‌లో అభివృద్ధి పథకంలో నడిపించుకుందాం

## రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** సమన్వయంతో డివిజన్‌లో అభివృద్ధి పథకంలో నడిపించుకుందామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. దక్షిణ కోరియా పర్యటన ముగించుకోని వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మైలార్‌దేవ్‌పల్లిలోని వారి నివాసంలో ప్రేమావతిపేట్, వాంబేకాలనీ, అప్కో కాలనీ, మర్కండేయనగర్, సాయిబాబానగర్ కాలనీ, బాబుల్‌రెడ్డినగర్ కాలనీలలోని కాంగ్రెస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ పార్టీలో ఉన్న పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి డివిజన్ అభివృద్ధి పథకంలో నడిపించుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సరికొండ వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్, మామిడి శెట్టి శ్రీనివాస్ నేత, గోపాల్ నాయక్,కృష్ణ,రాజు గౌడ్, పాండు రెడ్డి, రాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదర్‌గూడ దుర్గామాత దేవాలయంలో పునరుద్ధరణ పూజలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని అతి పురాతనమైన దుర్గామాత దేవాలయాన్ని పునరుద్ధరణ చేయటానికి ఆదివారం పూజలు నిర్వహించారు. ఉదయం 7 గంటలకు గణపతి, నవగ్రహ పూజలు, అభిషేకం, హెూమం చేసి గర్భాలయంలో ఉన్న పురాతన విగ్రహాన్ని గోమాత ద్వారా తీశారు. ఈ పూజలు మహేష్ పంతులు, భవాని పంతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు శెట్టిగారి వసంతరావుసుజాత దంపతులు, శెట్టిగారి రమేష్, శెట్టిగారి నరేందర్(చిన్న)ల కుటుంబ సభ్యులు చేయించారు. ఈ పూజా కార్యక్రమంలో కొలన్ సుభాష్‌రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి, మ్యాడం రామేశ్వరరావు, మొంగ్రడ నర్సింహ్మా, బర్ల మల్లారెడ్డి, మొంగ్రడ కొమురయ్య, వనం నర్సింహ్మా, సాబాదా వియజ్‌కుమార్, మ్యాడం జెవంత్, కుమ్మరి కళావతి, సి. హెచ్. రవి, శ్రీను, కె. హరి, శ్రీశైలం, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.





# రామప్పను సందర్శించిన జర్మనీ దేశస్తులు

**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం జర్మనీ దేశానికి చెందిన క్యరినా, హెల్గర్, రెజినా లు సందర్శించారు. రామప్ప రామలింగేశ్వరస్వామిని వారు దర్శించుకోగా ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ ఆలయ విశిష్టత, శిల్పకళా వైభవం గురించి వారికి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రామప్ప కట్టడం చాలా అద్భుతంగా ఉందని, ప్రకృతి చాలా అందంగా ఉందని కొనియాడారు. అనంతరం రామప్ప సరస్సును సందర్శించి సరస్సు అందాలను తిలకించారు.

# శిల్పారామం లో అలరించిన వారాంతపు సంస్కృతి కార్యక్రమాలు...



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్:** మాదాపూర్ లో నీ శిల్పారామంలో ఆదివారం కూచిపూడి మరియు భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి భూమిక గౌడ ఆనంద నర్తన గణపతిమ్, శృంగారలహరి కీర్తన, అష్టపది, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీ సిద్ధ కృష్ణ కూచిపూడి డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ గురువర్యులు శ్రీమతి సుజాత మూర్తి శిష్య బృందం గాయత్రీ, లలిత, సుభద్ర, తాన్యా, శాన్వి, లక్ష్మి,ఆద్య కళాకారులూ గణేశా పంచరత్న, అంబాష్టకం, వచ్చెను అలమేలుమంగా, భో శంభో, స్వాగతం కృష్ణ, శంకర శ్రీగిరి, ఒకపరి కొకపరి, ధనశ్రీ తిల్లాన , మంగళం మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

# రక్తదానం చేయండి- ప్రాణదాతలు అవ్వండి

## నేలకొండపల్లిలో మెగా రక్తదాన శిబిరం : ఎస్ఐ సంతోష్



**పాలేరు, క్రైమ్ మిర్రర్ ఖమ్మం:** పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల సందర్భంగా ఖమ్మం రూరల్ సబ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో 29-10-2024 మంగళవారం నేలకొండపల్లిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు నేలకొండపల్లి మండల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు అని విజ్ఞప్తి. బ్లడ్ డొనేషన్ క్యాంప్ నందు తీసుకున్న బ్లడ్ ని తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఉపయోగించబడును కావున ప్రతి ఒక్కరు సహకరించగలరని విజ్ఞప్తి.

**(బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** సికింద్రాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ పిలుపుమేరకు తెలంగాణ సదర్ సమ్మేళనం కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభన్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సదర్ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షులు క్యారగారి శ్రీధర్,వెంకటేష్ యాదవ్,19వ డివిజన్ యూత్ అధ్యక్షులు భాను, తదితరులు పాల్గొన్నారు



# బిజెపి పట్టణ అధ్యక్షుడికి ఘన సన్మానం...

**చండూరు,క్రైమ్ మిర్రర్:** మున్సిపల్ పట్టణంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదుకు ఇచ్చిన పిలుపు మేరకు నూటికి నూరు శాతం సభ్యత్వం పూర్తి చేసినందుకుగాను ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి బిజెపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ను పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం సభ్యత్వ నమోదును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్, స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి బిజెపి జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒబిసి అధికార ప్రతినిధి కోమటి వీరేశం, చండూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, తడకమల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి పర్సనబోయిన శ్రీను , ఎస్సీమోర్చా మున్సిపల్ అధ్యక్షుడు ఇరిగి కుమార్, రామ్ శెట్టి కిరణ్, చిట్టిప్రోలు వెంకటేశం, బోయపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## నాని కిరణాలు కవితా గ్రంధావిష్కరణ



**సంస్థాన్ నారాయణపుర్, అక్టోబర్ 27( క్రైమ్ మిర్రర్):** నాని కిరణాలు కవిత సంపుటి ఎంతో వస్తు వైద్యం ఉందని సమకాలీన విషయాలతో పాటు వర్తమాన కవులు నాణేల రచనల ద్వారా కవితా రంగంలో అడుగుపెట్టడం ఆనందోత్సవం అని డాక్టర్ ఎం గోపి అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కాంచనపల్లి రవికాంత్ రచించిన నాని కిరణాలు సంపుటిని ఆయన ఆవిష్కరించి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిత్వంలో మహిళల పట్ల సానుభూతితో కూడిన మహిళా సాధికారత కల్పిస్తుందన్నారు,ఈ కార్యక్రమంలో మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య సూర్య ధనంజయ, డాక్టర్ ఎస్ రఘు, ప్రసాద్ లాల్,తండా హరీష్, గోపాల్, ప్రముఖ కవి కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, రఘువీర్, ప్రతాప్, దాసోజు లలిత, ప్రకాష్, కోరెళ్ళ శ్రీనివాస్, శంకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామడుగు, అక్టోబర్ 27( క్రైమ్ మిర్రర్):** 2012-13 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రామడుగు గ్రామంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ హెడ్మాస్టర్ కే మల్ రెడ్డి హాజరైన విద్యార్థిని,విద్యార్థులు తమ జీవన శైలిని,తమ అనుభవాలను ఒక్కొక్కరుగా తమ గురువుల ముందు వివరించారు.అంతేకాకుండా జీవితంలోని కష్టసుఖాలను ఒకరికొకరు పంచుకున్నారు.ఈ సందర్భంలో పూర్వ విద్యార్థుల్లో ఒకరైన తనదైన శైలిలో తన స్నేహితులందరికీ ధైర్యం కల్పించి,స్నేహితులకు ఏ ఆపదవచ్చిన ఒకరికి ఒకరు తోడుగా ఉండి తమకున్న కష్టాలను తప్పించాలని తన తోటి స్నేహితులతో పంచుకున్నారు.తమకు పాఠ్యాలు నేర్పిన గురువులందరిని సన్మానించారు.విద్యార్థులందరూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకునీ ఆనందపడ్డారు.అనంతరం స్నేహితులందరికీ పలు రకాల వంటలు భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విద్య బోధించిన గురువులు, 2012-2013సంవత్సరం10.వతరగతికి సంభందించిన విద్యార్థిని,విద్యార్థులు.పెద్ద ఎత్తున



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కే మల్ రెడ్డి,హనుమాన్, బ్రహ్మం,శారద,సువిత,పలువురుగురువులు,విద్యార్థులు విద్యార్థినులు సహకారం తో ఆత్మీయ సమ్మేళనం విజవంతం చేశారు .

## పెద్దబావి వెంకటరెడ్డికి ఘన నివాళులు




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సీనియర్ నాయకులు పెద్దబావి వెంకట్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పాత గ్రామ పంచాయతీ చౌరస్తాలో పెద్దబావి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా మేయర్ పెద్దబావి వెంకట్ రెడ్డి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. పార్టీ అధికారంలోకి రావాలని ప్రతినిత్యం పార్టీ బలోపేతం కోసం పని చేసేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బాలింగని జంగయ్య, గట్టు బాలక్రిష్ణ, రంజిత్, సుభాన్ యాదవ్, బంగారి అశోక్, సుర్ణగంటి విజయ్, దిండు శ్రీనివాస్ గౌడ్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి (బాబు), కుమార్, క్యారగారి శ్రీధర్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వభూమిలో అక్రమ నిర్మాణం?

▸▸ నిబంధనలు మనకు జాంతానై అంటున్న కబ్జాదారులు. ▸▸ అధికారులు కనిపిస్తుందా?

**క్రైమ్ మిర్రర్, నందిగామ:** వడ్డించేవాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్న విందు భోజనమే అన్నట్లు ప్రభుత్వ భూములు కబ్జాఅవుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో కబ్జారాయుల్లు ఆడిందే ఆట పాడింది పాట అన్నట్లు వ్యవహారం సాగుతుంది. షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిలో కొంతమంది అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 1946 లోగల ప్రభుత్వ భూమిని అక్రమించి కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపట్టడమే కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండానే అందులో వెల్డింగ్ దుకాణాన్ని కూడా నిర్వహిస్తున్నారని, మరికొంతమంది తమ పట్టా భూమికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో కొంత భాగాన్ని ఆక్రమించుకొని చదును చేసి నిర్మాణాలు చేపట్టి వాటిని అద్దెకు కూడా ఇచ్చిన అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు.గతంలో ఈ సంఘటనపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన సర్వే చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని విన్నవించుకున్న అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత




అధికారులు ప్రభుత్వ భూమిని సర్వే చేసి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల చెర నుండి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

▸▸ రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ఈ రామ్మోహన్, డిఈ టెక్నికల్ శివశంకర్లు

**గండిపేట్(క్రైం మిర్రర్):** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ఈ రామ్మోహన్, డిఈ టెక్నికల్ శివశంకర్లు అన్నారు. టీఆర్వీకేఎస్ యూనియన్ హెచ్%-%58 విద్యుత్ ఉద్యోగులు రాజేంద్రనగర్ డివిజన్ ప్రెసిడెంట్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్రావు, కార్యదర్శి అర్జున్, కోశాధికారి జానకిరామ్, ప్రశాంత్, అర్జున్రావు, అశోక్, వినోద్, మేఘనాథ్ తదితరులు కలిసిని వారిని ఆదివారం సన్మానించారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోని వినియోగదారులకు సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# విధ్వంసాల వల్లనే ప్రకృతి వైపరీత్యాలు

▸▸ ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

**క్రైమ్ మిర్రర్, ములుగు(ప్రతినిధి):** జిల్లాలోని సమ్మక్క సారక్క తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో గత కొన్ని రోజుల క్రితం సంభవించిన భారీ అటవీ విపత్తు జరిగిన ప్రదేశాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు సంజీవ, గోవిందరావుపేట మండల అధ్యక్షులు సన్నగుండ్ల వెంకటేశ్వర్లతో కలిసి సందర్శించారు. గత కొన్ని రోజుల క్రితం మేడారం తాడ్వాయి రహదారికి ఆనుకొని ఉన్న దట్టమైన అడవి ప్రాంతంలో భారీ వర్షాలతో, సుడిగాలుల ప్రభావంతో సుమారుగా 600 ఎకరాల్లో 70 వేల చెట్లు వేర్లతో సహా పెకలించుకుని నేలమట్టమయ్యాయి. భారీ వృక్షాలు ఈ విధంగా నేలమట్టమవడం ఇది మొదటిసారని స్థానికులు చెప్పుకొచ్చారు. దీంతో భారీ అటవీ ప్రళయంతో బీభత్సవం జరిగిందని అన్నారు. ఆ సమయంలో రహదారిపై రాకపోకలు ఉంటే తీవ్ర ప్రాణనష్టం జరిగి ఉండేదని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ.. ప్రకృతి విధ్వంసాల వల్లనే ఇలాంటి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని, ఇలాంటి సంఘటనలపై లోతైన అధ్యయనం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ములుగు జిల్లాలో చాలా చోట్ల అడవులను నరకడంతో పాటు నదులలోని ఇసుకను తరలించడం కూడా భూగర్భ ప్రళయాలకు తావిచ్చే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రకృతికి విరుద్ధంగా ఏ పని చేసినా అంతే స్థాయిలో అనర్థాలు ఎదురవుతాయని అన్నారు. అటవీ బచావో పేరిట కార్యక్రమాలు ఏర్పాటు చేసి ములుగు ప్రాంతంలో ఉన్న అడవులను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల నాయకులు శ్రీను, వినోద్, అనిల్ కుమార్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.

# రైతుపై చెయ్యి చేసుకున్న ఏఎస్పై పై చర్యలు..

▸▸ విచారణ చేసి ఛార్జ్ మెమో ఇచ్చిన డిఎస్పి శివరాం రెడ్డి.



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని మునుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరి రైతుల మధ్య మసులుతున్న గొడవలో మునుగోడు ఏఎస్ఐ కోటిసింగ్ అత్యుత్సాహం ప్రదర్శించిన విషయం అందరికి తెలిసినదే. ఎస్ఐ పిలుస్తున్నాడు పోలీస్ స్టేషన్ కి రమ్మంటూ, ఏఎస్ఐ చేసిన వీరంగం అంతాఇంతా కాదు ఈ అంశం పైన నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డిని, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ విచారణకు అదేశించారు. పూర్తి విచారణ చేసిన అనంతరం ఏయస్ఐ కోటి సింగ్ కు నల్లగొండ డీఎస్పీ శివ రాంరెడ్డి ఛార్జ్ మెమో జారి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తన పరిధి సిబ్బందిని ఆయన హెచ్చరించారు. ఈ అంశం పైన నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డిని, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ విచారణకు అదేశించారు. పూర్తి విచారణ చేసిన అనంతరం ఏయస్ఐ కోటి సింగ్ కు నల్లగొండ డీఎస్పీ శివ రాంరెడ్డి ఛార్జ్ మెమో జారి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తన పరిధి సిబ్బందిని ఆయన హెచ్చరించారు

# ధర్మారావుపేట వాసికి ఓయూ డాక్టరేట్



**ఖానాపురం, అక్టోబర్ 27( క్రైమ్ మిర్రర్):** ఖానాపురం మండలం ధర్మారావుపేట గ్రామనికి చెందిన రుక్సానా ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ అందుకున్నారు. “కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ అకౌంటింగ్ ప్రాక్టీసెస్ ఏ స్టడీ ఇన్ సెలెక్ట్ కంపెనీస్” అనే అంశంపై రిటైర్డ్ ప్రొఫెసర్ శంకరయ్య పర్యవేక్షణలో పరిశోధన చేసారు.వారి పరిశోధనలో పర్యావరణ హితం కోసం పర్యావరణం కి కార్పొరేషన్ కంపెనీలు తీసుకుంటున్న చర్యలు తెలుపుతూ భవిష్యత్ లో పర్యావరణ పరిరక్షణకు కంపెనీలు నిర్వర్తించాల్సిన చర్యల్ని సలహాలుగా అందించారు. ఈ నెల 25 వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం లో జరిగిన మౌఖిక పరీక్షలో ఉత్తీర్ణులై కామర్స్ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఐదు సంవత్సరాల కృషి చేసి అవార్డ్ అందుకున్న డాక్టర్ రుక్సానా మొహమ్మద్ ని చైర్మెన్, డిపార్ట్మెంట్ హెడ్, కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు అభినందించారు. పారిశ్రామిక అభివృద్ధి అతివేగంగా జరుగుతున్న నేటి సమాజంలో పర్యావరణ హితం కోసం ఇలాంటి పరిశోధనలు ఎంతో ఉపకరిస్తాయని సమావేశానికి హాజరైన పలువురు ప్రొఫెసర్లు అభిప్రాయపడ్డారు. గ్రామ స్థాయి నుండి ఒక మహిళా ఉన్నత చదువులు చదవడం భావి తరాలకు స్ఫూర్తి కావాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 27 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం మున్నూర్ కాపు ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ 1993 బ్యాచ్ విద్యార్థులను చూస్తే ఎంతో ఆనందంగా వుంది తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఎంతో వున్నతి స్థితికి చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు మీ పిల్లలు కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అన్నారు చదువు ఎప్పటికీ అయినా ఉపయోగపడుతుంది చదువు లేకపోతే మనిషి జీవితం వృధా అవుతుంది విద్యార్థి క్రమశిక్షణ తో చదువుతో ముందడుగు పడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భువనగిరి శ్రీనివాస్ తాళ్లపల్లి నాగారాజు కోడూరి రాజు కాశీ మల్లేష్ ఆరుట్ల కిషోర్ మిర్యాల దుర్గాప్రసాద్ పండరి డాక్టర్ నరసింహ అన్నందాస్ సీతారాం సంజీవ మౌలాలి అజయ్ శ్రీధర్ సురేష్ కొన్నె వెంకటేష్, నాగరాజు నీల పోశెట్టి ఆరే శ్రీధర్,సుడుగు శ్రీనివాస్ రెడ్డి, చిత్తర్ల కృష్ణ, నరేందర్, నరసింహ, నవీన్, బలరాజ్, విద్యార్థినిలు నాగమణి, భానులత తదితరులు పాల్గొన్నారు.

# ఇర్విన్ నూతన మండల ఏర్పాటు పై అఖిలపక్ష నాయకుల సమావేశం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి నియోజకవర్గ నిఘా ప్రతినిధి:** మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామాన్ని నూతన మండలం ఏర్పాటు చేస్తున్నామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉత్తర్వులు విడుదల చేసిన విషయం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలిసినదే.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు పది నెలలు గడుస్తున్న ఇర్విన్ గ్రామాన్ని మండల కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన విడుదల చేయకపోవడంతో ఆదివారం గ్రామ అఖిలపక్షం నాయకులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతు ప్రభుత్వాలు ఇచ్చే ఉత్తర్వులకు విలువ లేనప్పుడు జిఓ విడుదల చేయడంలో అంతర్యం ఏమిటని అఖిలపక్ష నాయకులు ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. త్వరలోఇర్విన్ గ్రామాన్ని మండల కేంద్రం చేస్తున్నట్టు ప్రకటించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు తెలిపారు.ఈ విషయంపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఎంపీ డాక్టర్ మల్లు రవి చొరవ చూపి ప్రభుత్వ పెద్దలతో చర్చించి తుది ప్రకటన వెల్లడింప చేస్తారని వారన్నారు.

# విజయవంతమైన రోటరీ క్లబ్ ఉచిత ఆరోగ్య శిబిరం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి నియోజకవర్గ నిఘా ప్రతినిధి:** మాడ్గుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం స్వర్గీయ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సూదిని ధర్మారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సూదిని విష్ణువర్ధన్ రెడ్డి తోడ్పాటుతో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సాయని సుమన్ హైదరాబాద్ నాగోల్ వారి ఆధ్వర్యంలో నక్షత్ర హాస్పిటల్, మహా ఈఎన్ టి హాస్పిటల్, హెల్త్ ఆన్ ప్లస్ డాక్టర్ నితిన్, రమణిల సమక్షంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతంగా ముగిసింది. మండల కేంద్రంలో పలువురికి గుండె కు సంబంధించిన ఈసీజీ, చెవి, ముక్కు, గొంతు సంబంధించి పలు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో అత్యధికంగా ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోగా సమస్యలున్న వారికి మెరుగైన వైద్యం కోసం తీసుకోవాల్సిన మందుల వివరాలను, పరీక్షలకు సంబంధించిన వివరాలకు చెందిన చీటీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్న విష్ణు నేత తదితరులు పాల్గొన్నారు.






**( బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** జన్వాడ ఫామ్ హౌస్ లో జరిగిన రేవ్ పార్టీలో కేటీఆర్ కుటుంబ సభ్యులకు డ్రగ్ టెస్ట్ చేయాలంటూ సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో సిపికి ఫిర్యాదును అందజేసిన తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ పూజిత, మహిళా కాంగ్రెస్ నేతలు.

## శ్రీ కాశీవిశ్వనాథ స్వామి దేవాలయం ప్రారంభోత్సవంలో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మున్సిపాలిటీ కొత్తపేట్, వెంకటాపురం గ్రామ సరిహద్దుల్లో గల నూతనంగా నిర్మించిన కాశీ విశ్వనాథ స్వామి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాశీ విశ్వనాథ స్వామివారి ఆలయ నిర్మాణం కోసం సహకరించిన దాతలందరికి ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఎల్లవేళలా భగవంతుని ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భారతమ్మ కొమురయ్య యాదవ్, జిట్టా సంధ్యారాణి, ఆలయ కమిటీ అధ్యక్షుడు సిల్వేరి సాంబశివ, ఉపాధ్యక్షులు జిట్టరాజు, శ్రీనివాస్ యాదవ్, దండు శ్రీనివాస్, మేకల మల్లేష్ కాల్వ గణేష్ ముదిరాజ్, రాళ్ల బండి కుమార్ గౌడ్, తోట్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వాల నమోదు కార్యక్రమం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి చిట్యాల మున్సిపాలిటీ సభ్యత్వ ఇంచార్జ్ మాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని సభ్యత్వం నమోదు చేసిన నియోజకవర్గ ప్రభారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చికిలమెట్ల అశోక్ , ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గుంటోజు నాగ చారి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండ శ్రీనివాస్ రెడ్డి, సామ మహేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి నూతన సంఘం ఎన్నిక...

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని పద్మశాలి నూతన సంఘాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కోటచెందు, ఉపాధ్యక్షులుగా గంజి సుధాకర్,గంజి కృష్ణయ్య ప్రధాన కార్యదర్శులుగా ఉడుత హరికృష్ణ,నారని శ్రీనివాసులు,కోశాది కారిగా కోట రాజు లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంజి చెంద్రయ్య, పాలది రమేష్,నారని శ్రీకాంత్,ఉడుత బాలకృష్ణ,సామల అంజయ్య,ఉప్పల చంద్రశేఖర్, పాలాది భాస్కర్,గద్దమీది సాయి,కోట వెంకటేష్, సామల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188